దవాఖానలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి : కలెక్టర్

జనగామ రూరల్, నవంబర్ 27 : ప్రభుత్వ దవాఖానల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం మండలంలోని పసరమడ్ల శివారు చంపక్ హిల్స్‌లోని మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులను వైద్యులు అందిస్తున్న చికిత్సను అడిగి తెలుసుకున్నారు. ఓపీ విభాగాన్ని తనిఖీ చేసి సేవలను మరింత పెంచాలన్నారు. స్కానింగ్ రిజిస్టర్‌ను తనిఖీ చేసి, గర్భిణులకు వైద్య పరీక్షల అనంతరం వారి వివరాలను అబ్జర్వేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. వైద్య సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తించాలని, లేకుంటే శాఖాపరంగా చర్యలు తప్పవన్నారు. ఆసుపత్రిలో మందులు, వసతులు, వైద్య పరికరాలు ఉండేలా ఎప్పటికప్పుడు చూసుకోవాలని, సమస్యలుంటే తనకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రసూతి, పిల్లల వార్డు, క్యాంటీన్‌ను పరిశీలించి పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ మధుసూదన్ పాల్గొన్నారు.

'ఎన్‌పీఎస్‌ఎస్'పై రైతులకు శిక్షణ

జనగామ చౌరస్తా, నవంబర్ 27 : 'నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్' (ఎన్‌పీఎస్‌ఎస్) మొబైల్ అప్లికేషన్‌పై బుధవారం కలెక్టరేట్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయంలో ప్రగతిశీల రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మొబైల్ అప్లికేషన్ ఉపయోగాలు, తెగుళ్ల నిర్వహణలో దాని ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. ఎన్‌పీఎస్‌ఎస్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్ లోడ్ ఎలా చేసుకోవాలి? ఎలా ఉపయోగించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా తెగుళ్లను సులభంగా గుర్తించి, నియంత్రణ చర్యలు తీసుకునే విధానంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఆర్ సునీత, అసిస్టెంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు బీ బసవన్నప్ప, శ్వేత సూర్పూర్ తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆహ్వానం

నర్మెట, నవంబర్ 27: మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక ప్రాతిపదికన కెమిస్ట్రీ, బాటనీకి గాను బీఈడీలో తత్సమాన ట్రైనింగ్, సంబంధిత సబ్జెక్టులలో అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. టీజీటీ తెలుగు, హిందీ, ఇంగ్లిషు సబ్జెక్టులకు అవకాశం ఉందన్నారు. బీఎడ్/టీపీటీ సంబంధిత సబ్జెక్టులలో మెథడాలజీ కలిగి ఉన్నవారు ఈ నెల 30వ తేదీ సాయంత్రం 3 గంటలలోపు నర్మెట మోడల్ స్కూల్‌లో దరఖాస్తులు ఇవ్వాలని ఆమె సూచించారు. పూర్తి వివరాలకు 9676959203 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

రఘునాథపల్లిలో డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న సంతోష్

ప్రకటన

ఇందుమూలముగ సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు యగు శ్రీ నేమని వెంకట సూర్య సత్య శ్రీనివాస మూర్తి తండ్రి: నేమని వెంకట గోపాల క్రిష్ణమూర్తి, నివాసం: ఇ.నెం. 24-3/7, రోడ్ నెం.2, మల్కాజిగిరి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గారి పేరున రిజిష్టర్ అయిఉన్న భూమి సర్వే నెం.383/B/1/2 లో-0100 గుంట సర్వే నెం.383/B/2 లో 0-1000 గ.లు గలది రి.డా.నెం. 240/2024 ద్వారా కొనుగోలు చేసిన భూమి మొండ్రాయి రెవెన్యూ గ్రామం, కొడకండ్ల మం., జనగామ జిల్లా నందు కలదు, అట్టి భూమికి సంబంధించిన ఒర్జినల్ లింక్ రిజిస్ట్రేషన్ విక్రయ దస్తావేజు నెం. 152/2024 దివి.:0β-03-2024, మరియు లింక్ సవరణ డీడ్ నెం. 153/2024 దివి.:06-03-2024 గల రెండు డాక్యుమెంట్లు గుమ్మడి శన్ముకరావు గారి పేరున గలవి హైదరాబాద్ నుండి జనగామ బస్సులో ప్రయాణం చేయుముందుగా పోయినవి, అట్టి దస్తావేజులు ఎవరికైన దొరికినచో క్రింద తెలిపిన ఆఫీస్ అడ్రస్‌కు సమాచారం తెలుపగలరు. ఇట్టి బహిరంగ ప్రకటన నా. క్లయింటు కోరికమేరకు ఇవ్వడమైనది.
Dt: 27-11-2024, జనగామ.
సం/- **కందులదాసు**
B.A., LL.M., అడ్వకేట్, R/o Geetha Nagar
Jangaon, Jangaon Dist.
Cell: 9959663581.

అన్‌లైన్ ఎంట్రీని పూర్తి చేయాలి

రఘునాథపల్లి, నవంబర్ 27: సమగ్ర కుటుంబ సర్వే అన్‌లైన్ ఎంట్రీని సకాలంలో పూర్తి చేయాలని స్టేట్ క్వాలిటీ కంట్రోల్‌లో ఆఫీసర్ సంతోష్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టిన డేటా ఎంట్రీని బుధవారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. సంతోష్ మాట్లాడుతూ సర్వేలో ప్రజలు వెల్లడించిన ప్రతి అంశాన్ని క్షణంగా పరిశీలించి తప్పులు దొర్లకుండా ఈనెల 30 వరకు నమోదు పూర్తి చేయాలని కోరారు. జడ్పీ డిప్యూటీ సీఈవో సరిత, ఈడీఎం గౌతంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ మోహ్సిన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043, 9866584455.
NTW-326503

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

గోపా మండల అధ్యక్షుడిగా సత్యనారాయణ

దేవరుప్పుల, నవంబర్ 27: గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(గోపా) మండల అధ్యక్షుడిగా గొల్లపల్లికి చెందిన తీగల సత్యనారాయణను ఎన్నుకున్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు బుధవారం వెల్లడించారు. ప్రధాన కార్యదర్శిగా బస్వ వెంకన్న, కోశాధికారిగా ఓడపల్లి కొమురయ్య, ఉపాధ్యక్షులుగా చీకటి ఎల్లేశ్‌గౌడ్ మేకపోతుల వెంకటేశ్వర్లు, కార్యదర్శులుగా తీగల యాదగిరి, బత్తిని భరత్, గౌరవ సలహాదారుడిగా ఓడపల్లి రవీందర్‌ను ఎంపిక చేసినట్టు గోపా జిల్లా అధ్యక్షుడు మేకపోతుల ఆంజనేయులు విలేకరులకు తెలిపారు. .

జిల్లా విద్యాశాఖ అధికారికి సన్మానం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మాడిషెట్టి రమేశ్‌ను ఎమ్మార్పీ కంప్యూటర్ ఆపరేటర్ల సంఘం సభ్యులు బుధవారం సన్మానించారు. జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వారు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లగా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి రమేశ్, ప్రధాన కార్యదర్శి బక్కం రాజుకుమార్, రాష్ట్ర బాధ్యులు గోరంట్ల యాదగిరి పాల్గొన్నారు.

దేవరుప్పులలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు


లింగాలఘనపురంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ

రఘునాథపల్లిలో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్

'దీక్షాదివస్'ను పండుగలా నిర్వహించాలి

- తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పోరాటాన్ని వివరించాలి
- సన్నాహక సమావేశాల్లో నాయకులు


కొడకండ్లలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేత సిందె రామోజీ

దేవరుప్పుల, నవంబర్ 27: తెలంగాణ రాష్ట్రం కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 2009 నవంబర్ 29న చేపట్టిన ఆమరణ దీక్షను దీక్షాదివస్ పేరున పండుగలా జరుపుకోవాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్ అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో నాయకులు మాట్లాడారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఈ నెల 29న జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్షాదివస్‌కు మండలం నుంచి 300 ద్విచక్రవాహనాలతో ర్యాలీగా వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, చింత రవి, ఏల సుందర్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, సుడిగెల హనుమంతు, కుతాటి నర్సింహులు, అనంతోజు కృష్ణమూర్తి, మైదం జోగేశ్వర్, వంగ అర్జున్, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, గండిపల్లి యాకయ్య, తాటిపల్లి మహేశ్, ఏరువ రఫేల్‌రెడ్డి, కొండాజీ, చింత సోమయ్య, బానోత్ రాజన్న, తిరుమలేశ్, బస్వ వెంకన్న, యూత్ నాయకులు గుండె రమేశ్, పానుగంటి కృష్ణ, చింత పరశురాములు, సామ్రాట్, ప్రదీప్, అరుణ్ పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : ఈ నెల 29న నిర్వహించే దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్‌రెడ్డి అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ గండి యాదగిరి అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు. జయశ్రీ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఉద్యమ నేత కేసీఆర్ పోరాడి రాష్ట్రాన్ని సాధించారని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు ఏదునూరి వీరన్న, బైరు యాకన్న,చౌదరపెల్లి పూర్ణచందర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, గట్టగల్ల శ్రీహరి, ఎండీ జానీమియా, సింధూ, సోమిరెడ్డి, కేమిడి యాదగిరి, ఎర్ర కుమార్, కేమిడి వెంకటేశ్,గువ్వల రవి తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : యశ్వంతాపూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఈనెల 29న నిర్వహించే దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కో-ఆర్డినేటర్, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మండల ఇన్‌చార్జి ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండలాన్ని నాలుగు క్లస్టర్లుగా విభజించి ఇన్‌చార్జిలను నియమించామన్నారు. ఒక్కో క్లస్టరు నుంచి 300 మంది కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ముక్క పరశురాములు, లోకుంట్ల సృజన్, కొర్ర రాజేందర్‌నాయక్, దుబ్బాక హరీశ్‌గౌడ్, ఎండీ రంజాన్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : ఈ నెల 29న జిల్లా కేంద్రంలో నిర్వహించే దీక్షాదివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిందె రామోజీ అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జీసీసీ మాజీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, మాజీ ఎంపీపీ ధరావత్ జ్యోతి, రైతుబంధు సమితి మాజీ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ జక్కుల విజయమ్మ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ, నాయకులు దేశగాని సతీశ్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో రాణించాలి

జనగామ రూరల్, నవంబర్ 27 : క్రమశిక్షణ, పట్టుదలతో చదివి టెన్త్ ఫలితాల్లో 10 జీపీఏ సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా విద్యార్థులను కోరారు. బుధవారం మండలంలోని చౌడారం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి మెనూ అమలు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించాలని అధికారులు, ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జీసీడీవో గౌసియా బేగం, తహసీల్దార్ హుస్సేన్, ప్రత్యేక అధికారి రాణి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

ఐలయ్యను ఓదారుస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, నవంబర్ 27: మండలంలోని చౌడూరులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పర్యటించి మృతుల కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకుడు వాసర్ల ఐలయ్య కూతురు శిరీష(23) అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. మృతదేహాన్ని ఎర్రబెల్లి సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. గుండెపోటుతో మృతి చెందిన కారుపోతుల నర్సయ్య ఇంటికి వెళ్లి మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మరోవైపు మాజీ ఎంపీపీ ఇనుముల నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా పరామర్శించారు. నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, ఏల సుందర్, కొల్లూరు సోమయ్య, చింత రవి, హనుమంతు, బానోత్ రాజన్న, ఇనుముల రంగయ్య, మేకల సంపత్, యాదగిరి పాల్గొన్నారు.

వెల్దిలో రైతులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రఘునాథపల్లి, నవంబర్ 27: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్ అన్నారు. మండలంలోని వెల్ది, అశ్వరావుపల్లి, ఖిలాషాపురంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. రోహిత్‌సింగ్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు శ్రద్ధ తీ సుకోవాలన్నారు. గన్నీ సంచులను రైతులకు అందుబాటులో ఉంచాలని, దూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి రెండు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, టెంట్, మహిళలకు తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మోహ్సిన్ రైతులు పాల్గొన్నారు.

1న జిల్లా స్థాయి మహిళల కబడ్డీ పోటీలు

రఘునాథపల్లి నవంబర్ 27: మండలంలోని నిడిగొండ సెయింట్ పీటర్స్ ఫౌండేషన్ హైస్కూల్‌లో డిసెంబర్ 1న కబడ్డీ సీనియర్ మహిళల జిల్లాస్థాయి పోటీలు జరుగుతాయని కబడ్డీ పోటీల నిర్వహణ కమిటీ జిల్లా అధ్యక్షుడు తోట కూరి గట్టయ్య, కార్యదర్శి ఎర్రోళ్ల కుమార్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. పోటీల్లో పాల్గొనే 75 కిలోలలోపు బరువు కల్గిన యువతులు ఉదయం 9 గంటల వరకు వారి వివరాలను పాఠశాల ఆవరణలో నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు వారం రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి డిసెంబర్ 7 నుంచి 10వ తేదీ వరకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు హాజరయ్యే అవకాశం కల్పిస్తామని వారు పేర్కొన్నారు.

జీడికల్‌లో ముగిసిన రాములోరి బ్రహ్మోత్సవాలు

జీడికల్ ఆలయంలో పూజలు చేస్తున్న అర్చకులు

లింగాలఘనపురం, నవంబర్ 27 : మండలంలోని జీడికల్ సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా అర్చకులు ఆలయంలో శతఘట జలాభిషేకం నిర్వహించారు. మూల విరాట్‌కు అష్టోత్తర శతనామావళి, పుణ్యాహవచనం చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ కొనసాగించారు. పండితోపన్యాసం చేసి, మహాదాశీర్వచనంతో బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో వంశీ, జనగామ ఉప్పలమ్మ ఆలయ ఈవో రాములు, జీడికల్ ఆలయ చైర్మన్ ఏలె నరసింహమూర్తి, పూజారులు భార్గవాచార్యులు, మురళీకృష్ణమాచార్యులు,గట్టు శ్రీనివాసాచార్యులు, విజయసారథి, బుచ్చయ్య శర్మ, గట్టు రఘు రాం, రాఘవ, డైరెక్టర్లు మంద శ్రీధర్‌రెడ్డి, కడకంచి లక్ష్మి, మొటికె శ్రీశైలం, ఉడుగుల వెంకన్న, కత్తుల శ్రీనివాస్ రెడ్డి, శరభారెడ్డి, ఉపేందర్ ,తుపాకుల వెంకటేశ్ , బాచి రెడ్డి, భరత్‌కుమార్, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డీఈవోగా రమేశ్ బాధ్యతల స్వీకరణ

జనగామ చౌరస్తా, నవంబర్ 27 : జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా రమేశ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాను డీఈవో రమేశ్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇప్పటి వరకు డీఈవోగా విధులు నిర్వర్తించిన కే రాము జగిత్యాల జిల్లాకు బదిలీపై వెళ్లగా, జిల్లా విద్యాశాఖలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న రమేశ్‌కు బాధ్యతలు అప్పగించారు.

కలెక్టర్‌కు మొక్కను అందిస్తున్న రమేశ్

పశువులకు చికిత్స చేస్తున్న వైద్య సిబ్బంది

ఉచిత పశువైద్య శిబిరం

జఫర్‌గఢ్, నవంబర్ 27 : మండలంలోని తమ్మడపల్లి(జీ)లో బుధవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన వైద్య శిబిరంలో పశువులకు గాలికుంటు వ్యాది నివారణ టీకాలు ఇచ్చారు. ఉచిత గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు శ్రీనాథ్, రజిత పాల్గొన్నారు.

జనగామ పట్టణానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

ఫిల్టర్‌బెడ్ వద్ద యంత్రాలను పరిశీలిస్తున్న నాయకులు

జనగామ చౌరస్తా, నవంబర్ 27 : జనగామ పట్టణ ప్రజలకు చీటకోడూరు రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్ ద్వారా శుభ్రమైన తాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. బుధవారం సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రిజర్వాయర్ ఫిల్టర్ బెడ్‌ను సందర్శించారు. కనకారెడ్డి మాట్లాడుతూ సుమారు లక్ష జనాభా కలిగిన జనగామ పట్టణ ప్రజలకు తాగునీరు అందించడానికి కోట్లాది రూపాయలతో ఫిల్టర్ బెడ్లు ఏర్పాటు చేస్తే ప్రస్తుతం అవి తుప్పుపట్టి పోయాయని తెలిపారు. నీటిని క్లోరినేషన్ చేసే యంత్రాలు పనిచేయడం లేదని పేర్కొన్నారు. వాటికి మరమ్మతులు చేయించడంలో మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాశ్, అజారుద్దీన్, లింగం, వెంకటమల్లయ్య, కల్యాణి, లలిత, చందు, అంజమ్మ, రామ్ మల్లయ్య, మల్లేశ్ రాజ్, మహేందర్, ఉపేందర్, మునీర్, కనకాచారి, సుధాకర్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నియామకాలు చేపట్టాలి

రంగరాయిగూడెంలో మాట్లాడుతున్న రాగల్ల.ఉపేందర్

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : ఎస్సీ వర్గీకరణకు విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమాకాలు చేపట్టడం అన్యాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ అన్నారు. బుధవారం మండలంలోని రంగరాయిగూడెంలో నిర్వహించిన సమావేశానికి మంద శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఉపేందర్ మాట్లాడుతూ వర్గీకరణ మాదిగల జన్మహక్కు అన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఫలితాలను దళిత జాతికి అందకుండా కుట్ర చేస్తున్న వారిని ఎండగట్టాలని కోరారు. మాదిగలు ఏకతాటి మీదకు వచ్చి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కమిటీలు, కమిషన్ల పేరిట సీఎం రేవంత్‌రెడ్డి కాలయాపన చేయకుండా వర్గీకరణను అమలు చేస్తున్న పంజాబ్, హర్యానా, తమిళనాడు ప్రభుత్వాలను చూసి నేర్చుకోవాలని ఆయన సూచించారు. సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా నియామకాలు చేపట్టకుంటే ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 27 : దేవరుప్పుల మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ ఏవో మన్సూరికి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ ఇటీవల సదరు ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు కిందపడి బాలుడు మృతి చెందాడని తెలిపారు. బస్సులో అటెండెంట్ లేకపోవడం, డ్రైవర్ నిర్లక్ష్యంతో బాలుడు దుర్మరణం చెందాడన్నారు. దీనికి కారణమైన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ఘటనపై వివరాలు తెలుసుకోవడానికి పాఠశాలకు వెళ్లిన ఎస్ఎఫ్ఐ మహిళా నాయకులపై పాఠశాల యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడంతోపాటు బస్ డ్రైవర్లతో దాడి చేయించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ పాల్గొన్నారు.

బాల్య వివాహాల నియంత్రణకు కృషి చేయాలి

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, నవంబర్ 27 : బాల్య వివాహాల నియంత్రణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో బాలల పరిరక్షణ విభాగం, స్కోప్ ఎన్జీవో సంయుక్తంగా 'బాల్య వివాహ రహిత భారత్' ప్రచారంలో భాగంగా 'బాల్ వివాహ్ విముక్త్ భారత్' వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక, మానసిక సమస్యలు మొదలవుతాయని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో, ముఖ్యంగా తండాల్లో బాల్య వివాహాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కు సమాచారం అందించాలని షేక్‌రిజ్వాన్ బాషా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి దోర్నాల ఫ్లోరెన్స్, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ ఉప్పలయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎల్ రవికాంత్, పీవోఐసీ స్వప్నారాణి, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ రవి కుమార్, స్కోప్ ఎన్జీవో కోఆర్డినేటర్ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

షుగర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 27 : అనేక జబ్బులకు కారణమవుతున్న షుగర్ వ్యాధిపై అందరూ అవగాహన కలిగిఉండాలని డాక్టర్ అంబటి శ్రీనివాస్ అన్నారు. బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మమత హస్పిటల్‌లో ఫ్రీ డయాబెటిక్ క్యాంపు నిర్వహించి 60 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు, జోనల్ మాజ